# CHEMISTRY - SEMINAR ON COVID 19 (2021 - 2022)

## కరోనా మహమ్మారి రూపాంతరంపై వెబినార్

చార్మినార్: ప్రభుత్వ సిటీ కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాలభాస్కర్ అధ్యక్షతన రసాయన శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా ఆధ్వర్యంలో 'కోవిడ్-19తో సహ జీవనం -మహమ్మారిని నియంత్రించడానికి టీకాలు, చికిత్సలు ప్రభావం' అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. ఎక్స్‌పాన్షన్ టెక్నాలజీస్, ఆర్అర్‌డీ అధినేత, బాస్టన్, యుఎస్ఏ, శాస్త్రవేత్త డాక్టర్ మహేందర్ దేవాల్ ప్రధాన వక్తగా పాల్గొని టీకాల తయారీలో వివిధ దశల తయారీని వివరించారు. మోనోక్లోనల్, యాంటీబాడీ తయారీ, కరోనా జన్యు మార్పిడితో అల్ఫా, బీటా, డెల్టా, ఒమిక్రాన్‌గా రూపాంతరం, మార్పుల గురించి వివరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ ప్రొఫెసర్లు డి.అశోక్, వీర సోమయ్య, శ్రీధర్, కళాశాల సీనియర్ లెక్చరర్ డాక్టర్ ఏలూరి యాదయ్య, విద్యార్థులు, వివిధ కళాశాలల లెక్చరర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. డాక్టర్ ఎ.దయానంద్, ఎ.వసంత పాల్గొన్నారు.

సాక్షి హైదరాబాద్
Tue, 01 February 2022
https://epaper.sakshi.c



## సిటీ కళాశాలలో కొవిడ్ 19పై వెబినార్

**దిశ, చార్మినార్ :** ప్రభుత్వ సిటీ కళాశాల రసాయన శాఖ విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాలభాస్కర్ అధ్యక్షతన కొవిడ్ 19తో సహజీవనం మహమ్మారిని నియంత్రించడానికి టీకాలు, చికిత్సలు అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా రసాయన శాఖ అధిపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వెబినార్‌కు యూఎస్ఏ శాస్త్రవేత్త, ఎక్స్ పాన్షన్ టెక్నాలజీస్ ఆర్ అండ్ డీ అధినేత డాక్టర్ మహేందర్ బి.దేవాల్ ప్రధాన వక్తగా పాల్గొన్నారు. టీకాల తయారీలో వివిధ దశలు, ఫైజర్, జాన్సన్, మోడీర్నా కోవీషీల్డ్ టీకాలలో ఆర్ఎన్ఏ ఆధారితంగా తయారీని క్లుప్తంగా వివరించారు. వెబినార్‌లో పాల్గొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ ప్రొఫేసర్లు డి.అశోక్, వీర సోమయ్య, శ్రీధర్, కళాశాల సీనియర్ లెక్చరర్ డాక్టర్ ఏలూరి యాదయ్య, విద్యార్థులు, వివిధ కళాశాల లెక్చరర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

దిశ
Tue, 01 February 2022
https://epaper.dishadaily.com/c/6